GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 6 సంచిక : 104 ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ శనివారం : డిసెంబర్-21-2024 పేజీలు : 3

## ఉభయ సభలు నిరవధిక వాయిదా

- జేపీసీకి జమిలి ఎన్నికల బిల్లు




**టి మీడియా, డిసెంబర్ 20,ఢిల్లీ :**
పార్లమెంట్ ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. నవంబర్ 25న ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబరు 20తో ముగిశాయి. అయితే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అవమాన పరిచారంటూ ఇండియా కూటమి నేతలు శీతాకాల సమావేశాల చివరి రోజైన శుక్రవారం పార్లమెంట్ వద్ద నిరసన చేపట్టారు. విపక్ష నేతల నిరసనకు పోటా పోటీగా ఎన్డీఏ ఎంపీలు సైతం ప్లకార్డ్ లతో ఆందోళనకు దిగారు. దీంతో సభ్యుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

**రాజ్యసభ నిరవధిక వాయిదా**
విపక్షాల నిరసనల మధ్యే శుక్రవారం రాజ్యసభ సమావేశాన్ని మధ్యాహ్నం 12గంటలకు ఛైర్మన్ జగ్?దీప్ ధన్?ఖడ్? వాయిదా చేశారు. ఆ తర్వాత సభ ప్రారంభమైనా నిరసనలు తగ్గకపోవడం వల్ల రాజ్యసభను నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

**జేపీసీకి జమిలి ఎన్నికల బిల్లు**
జమిలి ఎన్నికల ముసాయిదాను జేపీసీకి పంపాలన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్?వాల్?ను స్పీకర్ ఓం బిర్లా కోరారు. ఆ సమయంలో విపక్ష సభ్యులు 'జై భీమ్' 'జై భీమ్' అని నినాదాలు చేశారు. అయినప్పటికీ జమిలి ఎన్నికల బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. కాగా, విపక్షాల నినాదాల మధ్యే ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభ ఛాంబర్‌లోకి ప్రవేశించారు.

# తెలంగాణలో ప్రజల ఆత్మగౌరవం భూమి

- అసెంబ్లిలో సీఎం రేవంత్ రెడ్డి
- భూభారతి బిల్లుకు శాసనసభ ఆమోదం
- ధరణి వల్ల రైతులు, ప్రజాప్రతినిధులు కూడా బాధలు



**టి మీడియా, డిసెంబర్ 20, హైదరాబాద్ బ్యూరో :**
రాష్ట్రంలో ప్రతి సమస్య భూమితోనే ముడిపడి ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'భూ భారతి' బిల్లుపై అసెంబ్లీలో చర్చలో భాగంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. రావి నారాయణ, బద్దం ఎల్లారెడ్డి, మల్లు స్వరాజ్యం వంటి వారు భూపోరాటాలు చేశారన్నారు. తెలంగాణలో ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేది భూమి అని సీఎం అన్నారు. భూమిని కాపాడుకునే క్రమంలోనే దొడ్డి కొమురయ్య లాంటివారు ప్రాణాలు కోల్పోయారని రేవంత్ రెడ్డి తెలిపారు. సర్వం ఒడ్డి పోరాటాలు చేసి భూములు కాపాడుకున్నారన్నారు. పేదల భూములను రక్షించేందుకే పటేల్? పట్వారీ వ్యవస్థను గతంలో రద్దు చేశారన్నారు. భూమిలేని పేదలకు ఇందిరాగాంధీ ప్రభుత్వం భూమి ఇచ్చి ఆత్మగౌరవం నిలబెట్టిందన్నారు. ఆక్రమణలు తొలగించి రైతుల హక్కులు కాపాడేందుకు గతంలో ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెచ్చాయని రేవంత్ రెడ్డి తెలిపారు. సన్నిహితులకే ధరణి పోర్టల్? అప్పగించారు : విపక్ష పార్టీ అహంభావంతో వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. స్పీకర్? పట్ల కూడా దారుణంగా వ్యవహరించారని మండిపడ్డారు. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్? రైతులను తమ భూములకు దూరం చేసిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. 2010లో ఒడిశా కూడా ఇదే ధరణి విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. ఒడిశా సర్కారే తప్పు చేసిందని ఎన్?ఐసీ, కాగ్? సూచిందన్న ఆయన అనుభవం లేని ఐఎల్? అండ్? ఎఫ్ఎస్ సంస్థకు అప్పగించవద్దని హెచ్చరించిందన్నారు. యువరాజుకు అత్యంత సన్నిహితులైన వారికి ధరణి పోర్టల్‌ను అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ధరణి పోర్టల్ నిర్వహణ ఏ కంపెనీ చేతిలోకి వెళ్లినా సీఈవోగా గాదే శ్రీధర్‌రాజు ఉన్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. విలువైన సమాచారం ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో : 50 లక్షల రైతుల వివరాలు, భూమి వివరాలను ఓ సంస్థ చేతిలో పెట్టారని రేవంత్ రెడ్డి విమర్శించారు. టెరాసిస్ చేతిలో పెట్టిన ధరణి పోర్టల్ పది సంస్థల చేతులు మారిందని రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. మన ధరణి పోర్టల్ ఫిలిప్పీన్స్, సింగపూర్, కెమెన్ ఐలాండ్స్, వర్జిన్ ఐలాండ్ మీదుగా తిరిగిందన్నారు. ఈ పోర్టల్?ను నిర్వహించిన వాళ్లెవరూ భారతీయులు కాదన్న రేవంత్ రెడ్డి తెలిపారు. ఆర్థిక నేరాలకు పేరొందిన దేశాలు, సంస్థల చేతుల్లో మన రైతుల వివరాలు పెట్టారని మండిపడ్డారు. ఎంతో విలువైన సమాచారాన్ని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టిన కేసీఆర్‌ను శిక్షించాలన్నారు. ముందుగా జాగ్రత్త పడటం వల్ల రూ.450 కోట్లు మిగిలాయి : మరోవైపు ఫార్ములా- ఈ కార్ రేసింగ్ అంశంపై కూడా సీఎం రేవంత్ స్పందించారు. ఫార్ములా- ఈ కార్ రేసింగ్ ప్రతినిధులు వచ్చి తనను కూడా కలిశారని తెలిపారు. రూ.600 కోట్ల పెండింగ్ నిధులు రావాల్సి ఉంది ఇవ్వమని అడిగారని వెల్లడించారు. మీరు ఊ అంటే మరోసారి ఈ కార్ రేసింగ్ నిర్వహిస్తామని నిర్వాహకులు తన వద్దకు వచ్చారని తెలిపారు. ఈ కార్? రేసింగ్? గురించి సభలో చర్చించాలని కేటీఆర్? ఇన్నాళ్లు ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. ఈ కార్? రేసింగ్?పై ఏసీబీ విచారణ జరుగుతున్నందున ఎక్కువ మాట్లాడలేనని రేవంత్ రెడ్డి తెలిపారు. హెచ్?ఎండీఏ ఖాతాలోని కోట్ల నిధులు నేరుగా లండన్?లోని కంపెనీకి ఎలా వెళ్తాయని ప్రశ్నించారు. రేసింగ్ నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్నది రూ.600 కోట్ల ఒప్పందం అని రేవంత్ రెడ్డి తెలిపారు. మిగతా డబ్బుల కోసం వాళ్లు వచ్చినప్పుడే ఈ విషయం తన దృష్టికి వచ్చినందున జాగ్రత్త పడటంతో హెచ్ఎండీఏకు రూ.450 కోట్లు మిగిలాయి అని రేవంత్ రెడ్డి వెల్లడించారు.



## గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం

- డోలీలకు స్వస్తి పలికేందుకు రహదారుల నిర్మాణం
- మన్యం, అల్లూరి జిల్లాల్లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన

**టి మీడియా, డిసెంబర్ 20, అల్లూరి/పార్వతీపురం :**
దశాబ్దాల పాటు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న అల్లూరి, పార్వతీపురం జిల్లాల్లోని కొన్ని గ్రామాల ప్రజలు సమస్యలకు ఇక ముగియనున్నాయి. గ్రామాల్లో సరైన రోడ్లు లేక గత 3 ఏళ్లలో దాదాపు 21 డోలి మోతలు జరిగాయి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో ఆ గ్రామాల్లో రొడ్లు నిర్మించనున్నారు. అయితే ఈ రహదారుల నిర్మాణంతో డోలీ కష్టాలకు ప్రభుత్వం ముగింపు పలకనుంది. క్షేత్రస్థాయిలో పర్యటించిన పవన్ కల్యాణ్: రెండున్నర ఏళ్లలో గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆరు నెలల్లో ప్రణాళిక తయారుచేసి పనులు ప్రారంభిస్తామనీ హామీ ఇచ్చారు. శుక్రవారం మన్యం, పార్వతీపురం జిల్లాల్లో పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో పర్యటించిన పవన్ కల్యాణ్ రోడ్ల నిర్మాణానికి మక్కువ మండలం బాగుజోలు నుంచి శ్రీకారం చూట్టారు. బాగుజోలు - సిరివరం రహదారికి రూ.9 కోట్ల అంచనాతో రోడ్డు నిర్మాణం చేపట్టారు. రహదారి నిర్మాణానికి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో పవన్ మాట్లాడుతూ గిరిజనులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా

మిగతా 3లో..

## హర్యానా మాజీ సిఎం ఓం ప్రకాష్ చౌతాలా మృతి

- ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం



**టి మీడియా, డిసెంబర్ 20, చండీగఢ్ :**
హర్యానా మాజీ ముఖ్యమంత్రి, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్డి) అధ్యక్షుడు ఓం ప్రకాష్ చౌతాలా మరణించారు. శుక్రవారం మధ్యాహ్నం గురుగ్రామ్‌లోని ఆయన నివాసంలో గుండెపోటుతో మరణించినట్లు ఐఎన్ఎల్డి వర్గాలు తెలిపాయి. వృద్ధాప్యం కారణంగా గత కొంతకాలంగా ఆయన రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేయడం లేదు. మాజీ ఉప ప్రధాని చౌదరి దేవీలాల్ కుమారుడైన చౌతాలా ఐదుసార్లు హర్యానా ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1989 నుండి 2005 వరకు ఐదు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు.

**ఓం ప్రకాశ్ చౌతాలా ప్రస్థానం**
హరియాణాలో చౌతాలా కుటుంబం చాలా పేరున్న రాజకీయ కుటుంబం. మాజీ ప్రధాని చౌదరీ దేవీలాల్ ఐదుగురు సంతానంలో ఓం ప్రకాశ్ చౌతాలా పెద్దవారు. 1935 జనవరి 1న జన్మించారు. ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన భార్య స్నేహ లత ఐదేళ్ల క్రితమే చనిపోయారు.
ప్రాథమిక విద్య తరువాత చౌతాలా చదువు మానేశారు. టీచర్ రిక్రూట్‌మెంట్ కుంభకోణం సమయంలో ఆయన తిహాఢ్ జైలుకు వెళ్లారు. అప్పుడే 82 ఏళ్ల వయస్సులో ఆయన 10వ తరగతి, 12వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. 2021లో జైలు నుంచి విడుదలైన ఆయన మళ్లీ రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేశారు. చౌతాలా పెద్ద కుమారుడైన అజయ్ సింగ్ చౌతాలా కూడా టీచర్ రిక్రూట్‌మెంట్ కుంభకోణంలో నేరస్థుడిగా తిహాఢ్ జైలుకు వెళ్లారు. తరువాత ఆయన ఎంపీ కూడా అయ్యారు. తరువాత తమ పార్టీతో విభేదించి 2018 డిసెంబర్‌లో జననాయక్ జనతా పార్టీని స్థాపించారు.
ఈయన కుమారులు దుష్యంత్, దిగ్విజయ్ జేజేపీ పార్టీ నేతలుగా కొనసాగుతున్నారు. వీరిలో దుష్యంత్ చౌతాలా హరియాణా ఉపముఖ్యమంత్రిగా పని చేశారు. చిన్న కుమారుడు అభయ్ సింగ్ చౌతాలా ఇండియన్ నేషనల్ లోక్ దళ్ సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు. ఈయన కుమారుడు అర్జున్ ఎమ్మెల్యేగా ఉన్నారు.

మిగతా 3లో..

# గోల్డ్ మోసాల వ్యాపారం

## 17 శాతం రాగి, 13 శాతం వెండి వస్తువులు

**టి మీడియా, డిసెంబర్ 20, ప్రత్యేక ప్రతినిధి :**
కర్నూలుకు చెందిన మహిళ ఓ బంగారం దుకాణంలో రెండు తులాల గొలుసు కొనుగోలు చేశారు. ఇంటి అవసరాల నిమిత్తం ఆమె భర్త బ్యాంకులో తనఖా పెట్టేందుకు వెళ్లారు. బ్యాంకు అధికారులు హాల్‌మార్క్ సెంటర్‌కు ఆభరణాన్ని పంపగా అందులో బంగారం 70 శాతం ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. 17 శాతం రాగి, 13 శాతం వెండి ఉన్నట్లు తేలడంతో వారు ఆశించినంతమేర రుణం ఇచ్చేందుకు బ్యాంకు నిరాకరించింది. రసీదు లేకపోవటంతో సదరు బంగారు వ్యాపారిపై బాధితులు ఫిర్యాదు చేయలేకపోయారు. బంగారు ఆభరణాల కొనుగోలులో ఎందరో మహిళలు, అమాయకులు మోసపోతున్నారు. పెద్దఎత్తున సొమ్ము కోల్పోతున్నారు. అయినా తూనికలు, కొలతల శాఖ అధికారులుగానీ వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు వినియోగదారులను నిలువునా మోసగిస్తున్నారు. బంగారం ధర రోజురోజుకు పెరిగిపోతుండటంతో అంతేరీతిలో మోసాలు ఎక్కువయ్యాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతవాసులు నిత్యం వంచనకు గురవుతున్నారు. ఇటు వినియోగదారులనేకాక అటు జీరో వ్యాపారంతో పన్ను ఎగ్గొడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. నిత్యం రూ.100 కోట్లకుపైగా వ్యాపారం : ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు, నంద్యాల, ఆదోని ప్రాంతాల్లో 800కుపైగా చిన్న, పెద్ద బంగారు దుకాణాలు, షోరూంలు ఉన్నాయి. ఒక్క కర్నూలు నగరంలోనే ప్రముఖ సంస్థల దుకాణాలతో సహా దాదాపు 400 వరకు ఉన్నాయి. సగటున రోజూ దాదాపు రూ.100 కోట్ల వ్యాపారం జరుగుతుందని వ్యాపార వర్గాల అంచనా. బంగారు ఆభరణాల విషయంలో షోరూంల నిర్వాహకులు కొంత నిబంధనలు పాటిస్తుండగా మధ్యతరహా దుకాణాల నిర్వాహకులు కొందరు నిబంధనలు పాటించడం లేదు. బంగారం నాణ్యత పరిశీలించే క్యారెక్టరైజేషన్ యంత్రం వాడటం లేదు.
బంగారు ఆభరణం తయారు చేసేందుకు కొంత రాగి



కలుపుతారు. అయితే నాణ్యత తెలిపే హాల్‌మార్క్ విషయంలో వినియోగదారులను మోసగిస్తున్నారు. 22 క్యారెట్ల బంగారు ఆభరణమంటూ 18 క్యారెట్ల ఆభరణాన్ని కట్టబెడుతున్నారు. అవగాహన లేని జనం పెద్దఎత్తున మోసపోతున్నారు. తూకాల్లోనూ అక్రమాలకు పాల్పడుతున్నారు. తెలివిగా రసీదులు ఇవ్వకుండా మామూలు కాగితాలపై రాసిస్తున్నారు. ఇటీవల తూనికలు, కొలతల శాఖ అధికారులు కర్నూలులో పలు బంగారు దుకాణాలను తనిఖీ చేసి 10 కేసులు నమోదు చేశారు.

### హాల్‌మార్క్ తప్పనిసరి

బంగారు ఆభరణాలకు సంబంధించి హాల్‌మార్క్ ద్వారా స్వచ్ఛత, నాణ్యత తెలుస్తుంది. భారతీయ ప్రమాణాల మండలి (బీఐఎస్) నిబంధనల మేరకు వ్యాపారులు హాల్‌మార్క్‌తోనే విక్రయించాల్సి ఉంటుంది. 24 క్యారెట్ల బంగారంపై 999, 23 క్యారెట్లపై 958, 22 క్యారెట్లు-916, 21 క్యారెట్లు-875, 18 క్యారెట్లైతే 750 అనే ముద్ర ఉంటుంది. ఈ నంబరు తర్వాత హాల్‌మార్క్ వేసిన కేంద్రం గుర్తు, తయారైన సంవత్సరం, ఆంగ్ల అక్షరం కోడ్ ఉంటుంది. బీఐఎస్ ధ్రువీకరించిన ఆభరణాల తయారీదారుల గుర్తు ఉంటుంది. హాల్‌మార్క్ లేనట్లయితే మోసాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. 24 క్యారెట్ల బంగారంలో ఇతర లోహాలేమీ ఉండవు 22 క్యారెట్ల బంగారు ఆభరణంలో రెండు వంతుల శాతం రాగి, జింక్ ఉంటుంది. 18 క్యారెట్లైతే ఆరు భాగాలు ఇతర లోహాలు ఉంటాయి. బంగారం శాతాన్ని టంచ్ మిషన్ల ద్వారా నిర్ధారిస్తారు. బీఐఎస్ అనుమతి పొందిన అనుమతిదారుడి వద్దే బంగారం శాతాన్ని నిర్ధారణ చేసుకోవాలి. కానీ ఎలాంటి అనుమతులు లేని టంచ్‌మిషన్ కలిగిన వారి వద్ద నిర్ధారణ చేస్తున్నారు. అధికారిక పత్రంపైకాక సాధారణ కాగితంపై రాసి ఇస్తున్నారు. హాల్‌మార్క్ గుర్తును చూసిన తర్వాతే ఆభరణం కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. వివిధ మార్గాల్లో తరలిస్తూ : ఉమ్మడి కర్నూలు జిల్లాలో బంగారం అక్రమ రవాణా పెద్దఎత్తున జరుగుతోంది. పసిడిని దిగుమతి చేసుకునే వ్యాపారులు 3 శాతం జీఎస్టీ, 12 శాతం ఎక్సైజ్ డ్యూటీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కొందరు వ్యాపారులు ఆయా పన్నులను ఎగవేస్తూ వ్యాపారం సాగిస్తున్నారు. కర్నూలు, నంద్యాల, రెండో ముంబయిగా పేరున్న ఆదోని ప్రాంతాలకు కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల నుంచి బంగారం అక్రమ రవాణా జరుగుతోంది. తమిళనాడు నుంచి హైదరాబాద్‌కు కర్నూలు మీదుగా అధికంగా బంగారం అక్రమ రవాణా సాగుతోంది. వ్యాపారులు తమకు నమ్మకమైన గుమస్తాల చేత ఆర్టీసీ బస్సులు, రైళ్లు, ప్రైవేటు వాహనాల్లో తరలిస్తుంటారు. తమిళనాడులో తయారయ్యే బంగారు ఆభరణాలను చాలామంది వ్యాపారులు జీరో దందాపైనే ఉమ్మడి జిల్లాకు రవాణా చేస్తుండటం గమనార్హం. ఎన్నికల సమయంలోనే హడావుడి : ఎన్నికల సమయంలో మాత్రమే చెక్‌పోస్టుల్లో తనిఖీలు చేయటం ఆ తర్వాత పట్టించుకోకపోవడంతో బంగారం అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఈ ఏడాది మేలో ఎన్నికల సమయంలో 785 గ్రాముల బంగారాన్ని అధికారులు పట్టుకున్నారు. ఇదే ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ నుంచి కొయంబత్తూరుకు వెళ్లే బస్సును కృష్ణగిరి మండలం అమకతాడు వద్ద తనిఖీ చేయగా 4.2 కిలోల బంగారు ఆభరణాలు, 5 కిలోల వెండి బయటపడింది. గతంలో రూ.కోట్ల విలువ చేసే వజ్రాభరణాలు పట్టుబడిన సందర్భాలున్నాయి. ప్రస్తుతం సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా కారణంగా ప్రభుత్వానికి నిత్యం రూ.కోట్ల మేర ఆదాయానికి గండి పడుతోంది.

## కేంద్ర మంత్రి ఇంట్లో క్రిస్మస్ వేడుకలు

- హాజరైన ప్రధాని మోదీ



**టి మీడియా, డిసెంబర్ 20,ఢిల్లీ :**
ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా డిసెంబర్ 25న క్రిస్మస్ జరుపుకోనున్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవులు జరుపుకునే పండుగలలో ఇది ముఖ్యమైనది. ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో దీనిని పెద్ద ఎత్తున జరుపుకుంటారు. గురువారం (డిసెంబర్ 19) ఢిల్లీలోని కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ నివాసంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ఏటా క్రిస్మస్ జరుపుకుంటారు. డిసెంబర్ 25 న జరుపుకునే ఈ వేడుకను ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే క్రిస్మస్ పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా సన్నాహాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ఏటా క్రిస్మస్ జరుపుకుంటారు. డిసెంబర్ 25 న జరుపుకునే ఈ వేడుకను ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే క్రిస్మస్ పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా సన్నాహాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలోనే క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.

## పారంభమైన సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలు

**టి మీడియా, డిసెంబర్ 20, ఇల్లందు**
సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభల సందర్భంగా జిల్లాలోని 24 మండలాల నుండి డెలిగేట్లు ఇల్లందుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఏలూరి భవన్‌లోని పార్టీ కార్యాలయం నుండి ప్రదర్శన ప్రారంభమైంది. ఈ ప్రదర్శనలో అగ్రభాగాన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, బి.వెంకట్, విడియం బాబురావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, పి.సోమయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే.రమేష్, సోషల్ మీడియా రాష్ట్ర ఇన్‌చార్జి పిట్టల రవి, జిల్లా నాయకులు బ్రహ్మాచారి, నబి, కొండపల్లి శ్రీధర్ రేపాకుల శ్రీను, ఇల్లందు మండల కార్యదర్శి ఆలేటి కిరణ్,



మిగతా 3లో..

# గ్రానైట్ అక్రమ దందా యథాతథం!

- అప్పుడు వైసిపి...నేడు టిడిపి నేతలు
- లారీల నుంచి ప్రైవేటు వసూళ్లు!
- రాయల్టీ ఎగవేత?



**టి మీడియా, డిసెంబర్ 20,ఒంగోలు :**

ప్రకాశం జిల్లాలో గ్రానైట్ అక్రమ రవాణా దందా యథాతథంగా కొనసాగుతోంది. ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీకి గండి పడుతోంది. లారీల నుంచి కొందరు అధికార పార్టీ నేతలు అక్రమంగా కప్పం వసూలు చేస్తూ కోట్లాది రూపాయలను తమ సొంత ఖాతాల్లో వేసుకుంటున్నారు. అప్పట్లో వైసిపి నేతలు కీలకంగా వ్యవహరించారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో ఇప్పుడు టిడిపి నేతలు ఈ దందా కొనసాగిస్తున్నారు. అధికారుల తనిఖీలు నామమాత్రమయ్యాయి. కొందరు పాలకపక్ష నేతలకు చెల్లింపులు జరగ్గానే ఎక్కడా ఆగకుండా వాహనాలు పోర్టుకు చేరుతున్నాయి. పోలీసు, మైనింగ్, రెవెన్యూ శాఖలకు ఎవరి వాటాలు వారికి చేరుతున్నాయనే ఆరోపణలున్నాయి. దీంతో, ప్రభుత్వానికి రాయల్టీ కట్టకపోయినా ఫర్వాలేదు%% కప్పం చెల్లిస్తే సరిపోతుందనే పరిస్థితి వచ్చింది. మొక్కుబడిగా అప్పుడప్పుడూ వాహనాలు పట్టుకొని కేసులు రాసి పెనాల్టీ వేసి వదిలేస్తున్నారు. అప్పుడూ అలాగే జరిగింది. ఇప్పుడూ అలాగే జరుగుతోంది. ఇప్పుడు పాలకపక్ష ఎమ్మెల్యేలు కొందరు తెరవెనుక ఉండి నడిపిస్తున్నారని, తన అనుచరుల ద్వారా వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చీమకుర్తి క్వారీల నుంచి ముడిరాళ్లతో లారీ బయటకు రాగానే వసూళ్లు చేస్తున్నారు. ఎన్ని నియోజకవర్గాల మీదుగా లారీ వెళుతుందో అన్ని చోట్లా కప్పం చెల్లించకతప్పడం లేదు. కప్పం కడితేనే లారీ సజావుగా పోర్టుకు చేరుతుంది. లేకుంటే కేసులను ఎదుర్కోవాల్సి వస్తోంది. రాయల్టీ కట్టకుండా ముడిరాళ్లు తరలిపోతుండడంతో రూ.కోట్లలో ప్రభుత్వాదాయానికి గండి పడుతోంది. వైసిపి ప్రభుత్వ హయాంలో లారీకి రూ.6 వేలు లెక్కన కప్పం వసూలు చేసేవారని, టిడిపి కూటమి ప్రభుత్వంలో రూ.రెండు వేలు పెంచి రూ.8 వేలు వసూలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే, కొందరు వ్యాపారులు ప్రభుత్వానికి రాయల్టీ కట్టి రాళ్లను తరలిస్తున్నారు. ఇటువంటి వారి నుంచి కూడా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించామని, మీకు ఎందుకు మామ్మూళ్లు ఇవ్వాలని కొందరు వ్యాపారులు అభ్యంతరం చెప్తున్నా, 'మీరు కూడా రాయల్టీ కట్టకుండా వెళ్లండి.. ఒకవేళ కట్టినా మాకు కప్పం తప్పదు' అంటూ వసూల్ రాజాలు తెగేసే చెప్తున్నారు. ఈ వ్యవహారంలో ఇటీవల గొడవలు కూడా జరుగుతున్నాయి. నేతల వద్ద పంచాయితీలు నడుస్తున్నాయి. చట్టప్రకారం వ్యాపారం చేయాలన్నా సాధ్యం కావడం లేదని కొందరు వ్యాపారులు వాపోతున్నారు. చీమకుర్తి ప్రాంతంలో 45 గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. ఇవి అధికారంలో ఏ పార్టీ ఉంటే వారి అనుచరుల చేతిలోనే ఉంటాయి. అధికారం మారగానే లీజులు కూడా చేతులు మారుతున్నాయి. సుమారు 175 లీజులు వరకూ ఉన్నాయి. బల్లికురవ ప్రాంతంలోనూ క్వారీలు ఉన్నాయి. అక్కడ గెలాక్సీ లేదు. సాధారణ రకం రాయి ఉంది. చీమకుర్తి గ్రానైట్‌కే అంతర్జాతీయంగా డిమాండ్ ఉంది. ఇదే ఎగుమతి అవుతోంది. ఇక్కడ నుంచి కృష్ణపట్నం, చెన్నరు పోర్టుల ద్వారా చైనా, జపాన్, ఇతర దేశాలకు ఎగుమతి అవుతోంది. జిల్లా నుంచి రోజుకు 300 వాహనాల ద్వారా 3,200 క్యూబిక్ మీటర్ల ముడిరాయిని తరలిస్తున్నారని అంచనా. బయటకు వచ్చిన ప్రతి లారీకీ వసూళ్లు తప్పడం లేదు. దీంతో, రాయల్టీ ఎగ్గొట్టి రాజకీయ దందాకు కప్పం కడుతున్నారు. కొందరు ఎమ్మెల్యేలకు, వాళ్లు చెప్పిన కొందరి ముఖ్యనేతలకు నెలలో ఇన్ని రోజులు రాళ్లను యజమానులు ఉచితంగా ఇవ్వాల్సి వస్తోంది. వాటినీ గుంపగుత్తగా అమ్మేసుకుంటున్నారు. అక్రమంగా తరలిస్తారు. గనుల శాఖ పాత్ర నామమాత్రంగా ఉంది. అధికారులు దాడులు నిర్వహిస్తే వారిపై రాజకీయ నేతల నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయి. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి చంద్రబాబు వరకూ వెళ్లిందని చెబుతున్నారు. అందుకే మొక్కుబడిగా కొన్ని లారీలను పట్టుకొని కేసులు రాశారనే చర్చ సాగుతోంది. రవాణా దందా కూడా ఉంది. చీమకుర్తి ప్రాంతంలోని కొందరు పాలకపక్ష నేతలు లారీకి అదనంగా రూ.1,500 వసూలు చేస్తున్నారు. ఎక్కడ నుంచి వాహనాలను అద్దెకు తెచ్చుకున్నా తమకు కప్పం కట్టాల్సిందేనంటూ తెగేసి చెప్తున్నారు. బల్లికురవ ప్రాంతం నుంచి ఎగుమతయ్యే రాళ్లకు వసూళ్ల దందా బెడద తప్పడం లేదు. 2021లో గనుల శాఖ నేతృత్వంలో నిఘా విభాగం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ అడపాదడపా 2,285 వాహనాలనుపైగా పట్టుకొని రూ.206 కోట్లు జరిమానా వసూలు చేశారు.

# ఐకమత్యమే మహాబలం

- సంఘటిత పోరాటాలే సమస్యలకు పరిష్కారం
- నూర్ భాషా దూదేకుల జన గర్జనలో జమాల్ఖాన్

**టీ.మీడియా,డిసెంబర్20,చింతూరు:**

సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటాలు ఐకమత్యతే సంఘాలకు మహాబలమని సంఘటిత పోరాటాలే సమస్యలకు పరిష్కారం అని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ విశాఖ జిల్లాలోని పెందుర్తి ప్రశాంతి నగర్ పోర్టు కళ్యాణ మండపం నందు శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో అన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా నూర్ భాషా దూదేకుల జన గర్జన ప్రారంభోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడినారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది నూర్ భాషా దూదేకుల జనాభా కలిగి ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. నూర్ భాషాల వెనుకబాటు తనము భాష, భేద వైరుధ్యం తదితర అంశాలపై మాట్లాడుతూ కుల వివక్షతకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే అభివృద్ధి చెందుతున్న ఇతర జాతి కుల సంఘాల వలె నూర్ భాషా దూదేకుల సంఘాలు కూడా ఆత్మ అభిమాన గౌరవ సాధనకై ప్రభుత్వ పాలన వ్యవస్థలో తగిన భాగస్వామ్యం పొందాల్సిన అవసరం ఉందన్నారు. చట్టసభల్లో ప్రశ్నించాలంటే శాసన సభ్యుల సీట్లు కూడా నూర్ భాషాలు పొందాల్సిన అవసరం ఉందన్నారు. యువజన మహిళ ఉద్యోగ, వ్యాపార, ఔత్సాహిక, పారిశ్రామికవేత్తలు సన్న చిన్న కారు వ్యవసాయ చేతివృత్తి కార్మికుల సంక్షేమం అభివృద్ధి వంటి వాటిపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పురోగతిని సాధించాలన్నారు. అనంతరం మాజీ శాసన మండలి చైర్మన్. రాష్ట్ర మైనార్టీ సలహాదారు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ వాస్తవంగా నూర్ భాషా దూదేకుల ఆర్థిక పరిస్థితి చాలా దయానింగా ఉందని గతంలో 50 కోట్ల రూపాయలు దూదేకుల సంక్షేమ నికి కేటాయించగా ప్రభుత్వం మారడంతో నిధులు వెనక్కి వెళ్లి పోయాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా దూదేకుల ఆధారాభిమానాలు టిడిపి ప్రభుత్వానికి మెండుగా ఉన్నాయని సంక్షేమానికి ఆర్థిక వనరులు కల్పించేందుకు తమ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ప్రధాన లక్ష్యాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ వారీగా బీసీ ముస్లిం కుటుంబాల సర్వే సమగ్ర ప్రణాళిక అభివృద్ధి కి కావాల్సిన వ్యవస్థీకృత నిధులు ఏర్పాటుకు కృషి చేయాలి, దూదేకుల కులవృత్తి ప్రత్యామ్నాయంగా రి హ్యాబిలిటేషన్ దిశగా ప్రత్యేక ఉపాధి భరోసా పథకమును అమలుపరచుటకై కృషి చేయాలి అని పలు లక్ష్యాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ సభకు అధ్యక్షులుగా ఇస్మాయిల్ వ్యవహరించారు. ఎస్కే షఫీ ఉల్లా ముస్లిం మైనారిటీ అసోసియేషన్ అధ్యక్షులు, నూర్ భాషా దూదేకుల రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డి మస్తాన్ బి, రాష్ట్ర నూర్ భాషా సంఘ అధ్యక్షులు కే పీర్ మహమ్మద్, ముస్లిం మైనార్టీ సాధికార ప్రతినిధి సుభాన్, షేక్ షఫీ ఉల్లా, షేక్ అబ్దుల్లా, సలీం, షేక్ రెహమాన్ ప్రముఖులు పాల్గొన్నారు.




# భారీ అగ్నిప్రమాదం...

- ఐదుగురు సజీవదహనం

**టి మీడియా, డిసెంబర్ 20, జైపూర్ :**



రాజస్థాన్‌లో శుక్రవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం జరిగి ఐదుగురు సజీవదహనమయ్యారు. మరో 20 మంది గాయపడ్డారు. ఈరోజు ఉదయం రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని అజ్మీర్ రోడ్‌లో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద ఆపి ఉంచిన సీఎన్‌జీ ట్యాంకర్‌లో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు ట్యాంకర్ నుంచి పక్కనే ఉన్న అన్ని వాహనాలకు వ్యాపించడంతో దాదాపు 40 వాహనాలు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు సజీవదహనమయ్యారు. 20 మంది గాయపడినట్టు తెలుస్తుంది. అగ్ని ప్రమాద సమాచారం తెలుసుకున్న వెంటనే ఘటనా స్థలానికి ఫైర్ టెండర్లు చేరుకున్నాయి. 22 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం కారణంగా అక్కడ దట్టంగా పొగలు అలుముకున్నాయి. దీంతో పక్కనే ఉన్న రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ప్రమాదంలో గాయపడినవారిని సవారు మాన్‌సింగ్ ఆసుపత్రిలోని అత్యవసర వార్డుకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. మరికొద్దిసేపట్లో రాజస్థాన్ ముఖ్యమంత్రి కూడా ప్రమాద స్థలికి చేరుకోనున్నారు.

# మహిళల అండర్-19 ఆసియాకప్

- ఫైనల్‌కు భారత్

**టి మీడియా, డిసెంబర్ 20, కౌలాలంపూర్ :**

అండర్-19 మహిళల ఆసియా కప్ టీ 20 టోర్నీలో భారత్ ఫైనల్ కు దూసుకెళ్లింది. శుక్రవారం శ్రీలంకతో జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో యువ భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లంక 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 14.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (32 బీ 24 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), కమలిని (28 బీ 26 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), మిథిల (17 బీ 12 బంతుల్లో 4 ఫోర్లు) రాణించారు. ఈశ్వరి (0), సానికా చాల్కే (4) విఫలమవడంతో భారత్ 5 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. తర్వాత త్రిష, కమిలిని నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. తర్వాత వీరిద్దరూ స్వల్పవ్యవధిలో అవుటయ్యారు. కెప్టెన్ నిక్కీ ప్రసాద్ (3) కూడా కాసేపటికే వెనుదిరిగింది. ఈ దశలో భవికా (7) అండతో




మిథిల జట్టును విజయం దిశగా నడిపించింది. శ్రీలంక బ్యాటర్లలో కెప్టెన్ మనుడి నానయక్కర (33 బీ 30 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్‌లు), సుముడు నిసంసాల (21) మాత్రమే రెండంకెల స్కోర్ చేశారు. సజనా కవిండి (9), రష్మిక (8), హిరుణి హన్సిక (2), దహమి (5), లిమాన్స (1) సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ చేరారు. భారత బౌలర్లలో ఆయూషి శుక్లా (4/10) మరోసారి మెరిసింది. పరుణికా సిసోడియా 2, షబ్నమ్ షకీల్, దఅతి కేసరి ఒక్కో వికెట్ పడగొట్టారు.



## క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ చేసిన ఎస్పీ

**టీ మీడియా, డిసెంబర్ 20, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలో మూడు రోజుల పాటు వింగ్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో వనపర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచులు నిర్వహించనున్న క్రీడాకారులకు టీ షర్ట్స్ శనివారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేతుల మీదుగా ఎనిమిది టీముల కెప్టెన్లకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. విద్యార్థి దశ నుండే విద్యతోపాటుక్రీడలపైమక్కువపెంచుకోవాలని విద్యార్థులకు క్రీడాకారులుగా రాణించాలని సూచించారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు పుస్తకాలతో మాత్రమే కుస్తీ పడుతున్నారని విద్యతో పాటు క్రీడలపై కూడా దృష్టి కేంద్రీకరించి నైపుణ్యం పెంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, మరియు క్రికెట్ క్రీడాకారులు ఉన్నారు.



## నూతనంగా ఆర్య వైశ్యులు అవోపా మహిళా విభాగం ఎన్నిక

**టీ మీడియా, డిసెంబర్ 20,వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లాలో నూతనంగా ఆర్య వైశ్యులు అవోపా మహిళా విభాగం ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అవోపా అధ్యక్షులు మలిపెద్ది శంకర్ మహిళా విభాగ్ అధ్యక్షురాలు వ%శీ%దనపు శిల్ప కార్యాక్రమంలో పాల్గొని ఆర్యవైశ్యులు మంచి కార్యక్రమాలు నిర్వహించాలని అన్ని కార్యక్రమలలో విద్యా దానం మహాదానం ఆర్యవైశ్య పేద విద్యార్థులకు మన చేయూతను అందిచాలని కోరడం జరిగింది. అలాగే నూతనంగా ఎన్నికయిన అధ్యక్షులకు వారి కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రములో వనపర్తి అవోపా వారు ప్రత్యేక కార్యక్రమాలు చెయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా అర్యవైశ్య ప్రతి సంగం అధ్యక్షులు క్రార్యయదర్శులు పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చేశారు.

## లోకాజిని పరామర్శించిన మాజీ మంత్రి

**టీ మీడియా, డిసెంబర్ 20, వనపర్తి బ్యూరో :**



25వ వార్డుకు చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు లోకాజీ ఇటీవల ప్రమాదానికి గుర్రై యశోద హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి .ఐసీయూలో ఉన్నా లోకాజీని పరామర్శించి ధైర్యం చెప్పారు.బయపడవోద్దని అన్నివిధాలుగా తన సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.యశోద హాస్పిటల్ మేనేజ్మెంట్ తో మాట్లాడి లోకాజీ తనకు ఆప్తుడని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.లోకాజీ స్పందించిన తీరును బట్టి త్వరగా కోలుకుంటాడని అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులకు తెలిపారు.

## వేసవిలోఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

- డివిజనల్ఇంజినీర్ లోనావత్ రాములునాయక్

**టీ మీడియా ,డిసెంబర్ 20, సత్తుపల్లి:**



వేంసూరు,డిసెంబర్ 20, టి .మీడియా,న్యూస్:- రానున్న వేసవి కాలంలో విద్యుత్ ఎద్దడి రాకుండా గృహ వినియోగదారులకు,వ్యవసాయ దారులకు,కమర్షియల్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేసే దానికి ముందస్తుగా లూజ్ లైన్ లను,ఒరిగిన,విరిగిన స్తంభాలను గుర్తించి తక్షణమే రీప్లేస్మెంట్ చేసే దానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సత్తుపల్లి డివిజన్ విద్యుత్ డివిజనల్ ఇంజినీర్ లోనావత్ రాములునాయక్ ఆదేశాలు జారీ చేశారు.వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల వేంసూరు సెక్షన్ విద్యుత్ కార్యాలయంలో వేం సూరు సెక్షన్ విద్యుత్ అధికారులతో,సిబ్బందితో సమీక్షా సమావేశం ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజినీర్ జొన్నలగడ్డ అనీల్ అధ్యక్షతన నిర్వహించి రాములునాయక్ పలు సూచనలు చేశారు.అనంతరం పాల్గొన్న అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ భూక్యా ప్రసాద్ బాబు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసే దిశగా పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో:- లైన్ ఇన్స్పెక్టర్ గంధం వెంకటేశ్వరరావు, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి,లైన్ మెన్ వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ లైన్ మెన్ లు లక్ష్మణ్,సాయి,రాజేష్,సబ్ ఇంజినీర్ జిలానీ, అన్ మాన్ కార్మికులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బాధితుల సమస్యలపై కలక్టర్ కు వినతి

**టీ మీడియా ,డిసెంబర్ 20, సత్తుపల్లి:**



ఖమ్మం కలెక్టరేట్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కలిశారు.సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం గ్రామ ప్రజలు సింగరేణి వల్ల పడుతున్న సమస్యలను మరియు కొత్తూరు గ్రామ రైతుల సమస్యలను కలెక్టర్ కి వివరించి పరిష్కారం చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.సమస్యలకు కలెక్టర్ త్వరలోనే పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు.రైతులు రాజేష్ వున్నారు.

# రణరంగంగా మారిన తెలంగాణ అసెంబ్లీ..

- బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ ఆగ్రహం

**టి మీడియా, డిసెంబర్ 20, హైదరాబాద్ బ్యూరో :**

ఉదయం రణరంగంగా మారింది తెలంగాణ అసెంబ్లీ. భూభారతి బిల్లుపై చర్చను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుకున్నారు. వెల్‌లోకి దూసుకెళ్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. పోడియం దగ్గర హరీష్‌రావు తోపాటు మరికొందరు ఎమ్మెల్యేలు హంగామా సృష్టించడంతో అసెంబ్లీ మార్షల్స్ అడ్డుకున్నారు. ఉదయం జరిగిన గొడవకు సంబంధించిన దృశ్యాలు బయటకు వచ్చాయి. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ సభ్యుల దూకుడు చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.బీఆర్ఎస్ ఆందోళనతో తెలంగాణ అసెంబ్లీ రెండుసార్లు వాయిదా పడింది. సభ ప్రారంభం కావడంకావడమే ఆందోళనకు దిగింది బీఆర్ఎస్. ఫార్ములా ఈ-రేస్ అంశంపై మాట్లాడిన హరీష్‌రావు చర్చకు పట్టుబట్టారు. అయితే, గవర్నర్ అనుమతి ఇచ్చిన తర్వాతే కేసు పెట్టారంటూ కౌంటర్ ఇచ్చారు కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి. అయినా, బీఆర్ఎస్ ఆందోళన కొనసాగడంతో సభను వాయిదా వేశారు స్పీకర్‌సభ, తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా బీఆర్ఎస్ నిరసన కొనసాగింది. భూభారతి బిల్లుపై మంత్రి పొంగులేటి మాట్లాడుతుండగా స్పీకర్ పోడియం దగ్గరకు దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు బీఆర్ఎస్ సభ్యులు. వెల్‌లోకి వెళ్లిన బీఆర్ఎస్ సభ్యులపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో పేపర్లు చించి స్పీకర్‌పైకి విసిరేశారు బీఆర్ఎస్ సభ్యులు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుతో కాంగ్రెస్ సభ్యులు



ఎదురుదాడికి దిగారు. పరస్పరం పేపర్లు విసురుకోవడంతో సభలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. మార్షల్స్‌కి, బీఆర్ఎస్ సభ్యులకి మధ్య తోపులాట జరిగింది.బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డారు స్పీకర్ గడ్డం ప్రసాద్. భూభారతి బిల్లును అడ్డుకోవద్దని సూచించారు. స్పీకర్‌పై బీఆర్ఎస్ సభ్యులు దాడికి యత్నించారంటూ మండిపడ్డారు మంత్రి పొంగులేటి. సభలో గూండాగిరి, దాదాగిరి చేస్తామంటే కుదరదంటూ వార్నింగ్ ఇచ్చారు. అసెంబ్లీ లోపలా బయట అధికార, విపక్షాల మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడిచింది. అయితే, బీఆర్ఎస్ సభ్యులు.. స్పీకర్‌ను కొట్టేంత పనిచేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చింది.




## హక్కుల సాధన కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి

- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష

**టీ మీడియా ,డిసెంబర్ 20, ఆత్మకూర్ :**

అమరచింత మండల కేంద్రంలో హక్కుల సాధనకై కార్మికులు ఉద్యమ బాటకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ వనపర్తి జిల్లా కార్యదర్శి మోష పిలుపునిచ్చారు. అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో శుక్రవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా రెండవ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన బీడీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూసాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు.

ప్రతి కార్మికునికి ప్రావిడెంట్ ఫండ్, గ్రాడ్యుటి చట్ట ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ చేసే ప్రతి కార్మికునికి జీవన భృతి ఇవ్వాలని ,ఇందిరమ్మ ఇళ్ల కొరకు 5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల కేంద్ర ప్రభుత్వం మొత్తం 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మిక ఆసుపత్రులకు తగిన నిధులు బీడీ కార్మిక ఆసుపత్రుల్లో అన్ని రకాల టెస్టులు నిర్వహిస్తూ చికిత్స అందించాలి . మహిళల ప్రసూతికి, పిల్లల స్కాలర్షిప్ లను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## దళిత స్పీకర్ పై బీఆర్ఎస్ నేతల దాడిని ఖండిస్తున్నాం

- శ్రీరంగాపురం మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్

**టీ మీడియా, డిసెంబర్ 20, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ శాసనసభలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ నేతలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల సోషల్ మీడియా సొప్పరి రమేష్ అన్నారు.శాసన సభలో శుక్రవారం చీకటి రోజుగా భావిస్తున్నామని దళిత స్పీకర్ పైన కాగితాలు తన ముఖంపై విసిరేస్తూ అతనిపై దాడికి యత్నించిన బీఆర్ఎస్ నేతల దురంకారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఒక దళిత స్పీకర్ను సభలో అవమాన పరుస్తూ, అవహేళన చేస్తూ చేసినటువంటి బీఆర్ఎస్ నేతల వికృత చేష్టలను తెలంగాణ సమాజం గమనిస్తుందన్నారు. ప్రజల కాళ్లు పట్టుకొని ప్రజా బిక్షతో ఎమ్మెల్యే అయినా కౌశిక్ రెడ్డికి చెప్తున్నాం బిడ్డ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ రోజు నుంచి నీ వికృత చేష్టలు తెలంగాణ సమాజం గమనిస్తుంది సమయం వచ్చినప్పుడు ప్రజలు నీ బెండు తీస్తారని హెచ్చరిస్తున్నాం అలాగే శాసనసభలో ఆగ్గిపెట్టె హరీష్ రావు ఎదురుగా ఉన్న ఎమ్మెల్యే ను ముందుకు తోస్తూ స్పీకర్ పైన దాడి చేయించే కుట్ర చేసాడు కాబట్టీ కల్వకుంట్ల కుటుంబానికి అధికారం పోయిందనే అహంతో మొన్న లగచర్లలో కిరాయి మూకలతో అధికారులపై దాడులు చేయించారు . శాసన సభలో స్పీకర్ పై చేయించిన వికృత దాడికి కేటీఆరే వాళ్ళ కుటుంబమే కారణం కాబట్టీ స్పీకర్ పై దాడికి యత్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలనీ కోరుతున్నాం ఈ దాడిలో కీలక పాత్ర పోషించిన హరీష్ రావు, కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. పదేళ్ల అవినీతి పాలనలో త్వరలో కేటీఆర్ జైలు కూడు తినబోతున్నారని అన్నారు.

# మహిళలకు స్వయం ఉపాధితో ప్రోత్సాహం

- మహిళలు ఆర్థిక స్వేచ్ఛను కలిగి ఉండాలి
- అదనపు కలెక్టర్ శ్రీజ

**టీ మీడియా, డిసెంబర్ 20,కారేపల్లి:**




మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కోసం స్వయం ఉపాధి పథకాలతో ప్రోత్సహిస్తున్నట్లు ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల మహిళ సమాఖ్య సమావేశానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతులకు, మహిళలకు స్వయం ఉపాధిలో ప్రోత్సాహం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.తక్కువ కాల వ్యవధిలో స్వయం ఉపాధి చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి బ్యాంకుల ద్వారా అందించే రుణాలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం అవుతారన్నారు. రుణాలు తీసుకొని చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని ఆర్థికంగా మహిళలు స్థిరపడుతున్నారని అన్నారు. మహిళా సంఘాలకు విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ లు కుట్టించే బాధ్యత అప్పగించామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను కూడా మహిళా సంఘాలకు ఇవ్వటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో మండల తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, ఐకెపి ఎపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సీసీలు తుమ్మలపల్లి అనిల్, పగడాల పుష్ప, గౌసియా బేగం, వెంకన్న, విజయ లక్ష్మి, మండల సమైఖ్య అధ్యక్ష,కార్యదర్శులు ఇర్ప సుహాసిని, జిగట లక్ష్మి, కోశాధికారి ఎం.శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి లో అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

**టీ మీడియా, డిసెంబర్ 20,కారేపల్లి:**




పార్లమెంటులో అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కారేపల్లిలో శుక్రవారం అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేశారు. మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను మంత్రి పదవి నుండి బర్తరప్ చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా పై ఎస్సీ ఎస్టీ కేసుని పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు సోమందల రాములు, నాయకులు మైప పిరయ్య, తలారి చంద్ర ప్రకాష్, పప్పుల నిర్మల, పొక్కిలి యుగంధర్, సోమందుల నాగరాజు తొగరు పోతయ్య, సోమందుల వెంకటేశ్వర్లు, గుంజా రత్తయ్య, నందనూరి సురేష్, తడికమల్ల వెంకయ్య, యేసు, కందుల ప్రసాదు, కేవీపీఎస్ నాయకులు తలారి దేవప్రకాష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్ములా రేసు కేసు

- హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్
- 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దు

**టి మీడియా, డిసెంబర్ 20, హైదరాబాద్ బ్యూరో :**

మాజీ మంత్రి కేటీఆర్ హైకోర్టులో ఫార్ములా ఈ రేసు వ్యవహారంలో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. గురువారం ఏసీబీ ఈ ఫార్ములా రేసు వ్యవహారంలో కేటీఆర్‌పై కేసు నమోదు చేసింది. ఈ సందర్భంగా ఆయన హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. లంచ్ బ్రేక్ తర్వాత ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని కోర్టును ఆయన కోరారుఫార్ములా ఈ కార్ రేసింగ్‌లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటి నుంచో కేటీఆర్‌పై ఆరోపణలు చేస్తూ వస్తుంది. అయితే తాజాగా తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేటీఆర్ పేరును ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసులో %ూా%1 గా కేటీఆర్, %ూా%2గా ఐఏఎస్ అధికారి మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్, గా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిగా పేర్కొన్నారు. ఆర్‌బీఐ మార్గదర్శకాలను ఉల్లంఘించి ఫార్ములా ఈ ఆర్గనైజర్స్ (ఎఫ్ఓఈ) అనే విదేశీ కంపెనీకి హెచ్ఎండీఏ రెండు దఫాలుగా రూ.45 కోట్లు చెల్లించిందని ఏసీబీ ఆరోపించింది. అనధికారిక లావాదేవీలకు సంబంధించి అప్పటి తెలంగాణ ప్రభుత్వానికి ఆర్‌బీఐ రూ.8 కోట్ల జరిమానా విధించిందని, ఆ తర్వాత గత ఏడాది చివర్లో



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని చెల్లించిందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. ఇది ఇలా ఉంటే ఫార్ములా ఈ రేసుపై శాసనసభలో చర్చ జరగాలని, దీంతో అసలు ఏం జరిగిందో తెలంగాణ ప్రజలకు తెలిసేలా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు.2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంలోని పలువురు మంత్రులు ఫార్ములా ఈ రేస్ నిర్వహణలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన చెల్లింపుల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని కేటీఆర్ వస్తున్న ఆరోపణలను కొట్టిపారేశారు. హైదరాబాద్ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేసేందుకు ఈ రేసును నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దు: హైకోర్టు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ఇప్పటికే పూర్తయినందున మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం, ప్రభాకర్‌రావు, గండ్ర మోహన్‌రావు హైకోర్టులో వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక చట్టం కింద పెట్టిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవని, ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కోరారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం ఈనెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది.

**రంగంలోకి ఈడీ :**

మాజీ మంత్రి కేటీఆర్?పై తెలంగాణ ఏసీబీ నమోదు చేసిన ఫార్ములా ఈ-రేసు కేసులో ఈడీ రంగంలోకి దిగింది. ఏసీబీ కేసులో ఎఫ్ఐఆర్, డాక్యుమెంట్లు ఇవ్వాలని ఈడీ లేఖ రాసింది. వివరాలు రాగానే మనీ లాండరింగ్ నమోదు చేయనుంది. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో గురువారం కేసు నమోదు చేసిన ఏసీబీ నాటి పురపాలక శాఖ మంత్రిగా వ్యవహరించిన కేటీఆర్‌ను ప్రధాన నిందితుడి (ఏ1)గా పేర్కొనడం తెలిసిందే.

## చౌతాలా మృతి పట్ల మాజీ ఎంపీ నామ విచారం

**టీ మీడియా, డిసెంబర్ 20, ఖమ్మం :**



భారత 6వ ఉప ప్రధాని చౌదరి దేవి లాల్ కుమారుడు ఇండియన్ నేషనల్ లోక్ దళ్ అధ్యక్షుడు, హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా మృతిపట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ విచారం వ్యక్తం చేసారు. శుక్రవారం గురుగ్రామ్‌లో ఓం ప్రకాష్ చౌతాలా గుండెపోటుతో తుదిశ్వాస విడిచారని ఆయన తన జీవింతాంతం రాష్ట్రానికి, ప్రజలకు సేవ చేశారు వారి మరణం తీరని లోట అని అన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా మంచి వ్యక్తి అని 1989 నుండి 2005 వరకు హర్యానాకు ముఖ్యమంత్రిగా పని చేసారన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని నామ గుర్తు చేసుకుంటూ ఆయన రైతుల పక్షపాతి అన్నారు. 15వ లోక్ సభ లో నామ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఉన్న సమయాన పలుమార్లు వారి తండ్రి చౌదరి దేవి లాల్ జయంతి వేడుకుల్లో పాల్గొనడం జరిగిందని, ఆ సభల్లో రైతులు భారీగా పాల్గొనే వారని నామ పేర్కొన్నారు. వారి కుటుంబం నుండి దాదాపు మూడు తరాల వారు ప్రజాసేవలో నే వున్నారని ఇప్పుడు నాల్గో తరం ఓం ప్రకాష్ చౌతాలా మనవడు, దుష్యంత్ చౌతాలా, జననాయక్ జనతా పార్టీ నాయకుడు, హర్యానా ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారన్నారు. ఓం ప్రకాశ్ చౌతాలా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

**టీ మీడియా, డిసెంబర్ 20,కారేపల్లి:**



కారేపల్లి మండలానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి కార్యాలయం లో పలువురికి పంపిణీ చేసారు. బాధితుల కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పంపిణీ చేశారు. బాధితులకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన ప్రభుత్వం అనేక రూపాలలో ఆదుకుంటుందని రాజశేఖర్ అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మద్దిన్ని చంద్రశేఖర్, రాధాకృష్ణ, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం

**(మొదటిపేజీ తరువాయి...)**

గిరిజనుల బాగు కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు. 4 వేల గిరిజన తండాల్లో రోడ్లు వేయాలని సీఎంను అడిగానని తెలిపారు.రోడ్లను నేనే స్వయంగా పర్యవేక్షిస్తా: గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అలానే గిరిజన పిల్లలంతా బాగా చదువుకోవాలని పవన్ కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లవుతున్నా ఇప్పటికీ ఇక్కడ రోడ్లు వేసుకోలేకపోయాం కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలో కొత్తగా రోడ్లు నిర్మించుకుంటున్నామని వెల్లడించారు. 2017లో గిరిజన ప్రాంతాల్లో తిరిగినప్పుడు కొన్ని సమస్యలు చూశానని తాగునీరు, రోడ్లు లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అందమైన జలపాతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసుకోవాలి. పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు మాకు సంతోషంగా ఉంది. గత ప్రభుత్వ నాయకులు రుషికొండలో ప్యాలెస్ కట్టారు కానీ గిరిజన గ్రామాలకు రోడ్లు వేయలేకపోయారు. గిరిజన గ్రామాల్లో వేసే రోడ్లను నేనే స్వయంగా పర్యవేక్షిస్తాను. - పవన్?కల్యాణ్?, డిప్యూటీ సీఎంతీరనున్న డోలి సమస్యలు: ఈ రోడ్ల నిర్మాణంతో రెండు జిల్లాల్లోని గిరిజన గ్రామాల ప్రజలకు డోలి సమస్యలు తీరనున్నాయి. మొత్తం రెండు జిల్లాల వ్యాప్తంగా 19 నూతన రోడ్లకు శంకుస్థాపనలు జరగనున్నాయి. దాదాపు 36.71 కోట్ల వ్యయంతో, 39.32 కి.మీ మేర నూతన రోడ్ల నిర్మాణం జరగనుంది. ఈ రోడ్ల నిర్మాణంతో 55 గిరిజన గ్రామాలకు చెందిన 3782 మందికి డోలీల బాధల నుండి విముక్తి లభించనుంది.

## రాయితీతో రైతులకు వరి విత్తనాలు

- మండల వ్యవసాయ అధికారి

**టీ మీడియా, డిసెంబర్ 20, వనపర్తి బ్యూరో :**



భారత ప్రభుత్వం ఆహార ధాన్యల ఉత్పత్తి పెంచే ఉద్దేశంతో జాతీయ ఆహార భద్రత మిషన్ అనే పథకాన్ని ప్రారంభించింది. దీని కింద వరి విత్తనాలను రాయితీతో రైతులకు అందిస్తుంది . అందులో భాగంగా కొత్తకోట మండలానికి ఎంటీయు1010 అనే వరి రకం (దొడ్డురకం) 16 (పదహారు) క్వింటాల్లు వచ్చాయి. కిలో 10 రూపాయల రాయితీతో 25 కిలోల బస్తా 745రూ?కు లభిస్తుంది. కావలసిన రైతులు మండల వ్యవసాయ అధికారి దగ్గర సీడ్ పర్మిట్ తీసుకొని, ఆగ్రో రైతు సేవా కేంద్రం -3, దగ్గర కొనుగోలు చేసుకోగలరు అని కొత్తకోట మండల వ్యవసాయ అధికారి తెలిపారు.గమనిక : ఒక రైతుకు గరిష్టంగా 2.5 ఎకరాలకు సరిపడా విత్తనాలను మాత్రమే తీసుకోగలరు. సీడ్ పర్మిట్ కొరకు - పట్టా దారు పాస్బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రాగలరు.

## గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు మాజీ మంత్రి కి ఆహ్వానం

**టీ మీడియా, డిసెంబర్ 20, వనపర్తి బ్యూరో :**



రాణి లక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు అదివారం జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డినీ ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వాన కమిటీ ఆహ్వానించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్న ఆహ్వాన కమిటీకి అభినందనలు తెలిపారు.కమిటీ సభ్యులు శాలువాతో మాజీ మంత్రిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు మాజీ జాయింట్ కలెక్టర్ చీర్ల.శ్రీనివాసులు, లెక్చరర్ గులాం హుస్సేన్, పి.పి కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ వాకిటి.శ్రీధర్, అఖిల పక్షం ఐక్యవేదిక అధ్యక్షులు జి.సతీష్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు నందిమల్ల.అశోక్, మాణిక్యం పాల్గొన్నారు.

## బంజారాల ఆత్మ గౌరవాన్ని గుర్తించాలి

- నారా లోకేష్ ను కలిసిన రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్

**టీ మీడియా, డిసెంబర్ 20, వనపర్తి బ్యూరో :**



తిరుమల తిరుపతి దేవస్థానంలో బంజారాల ఆత్మ గౌరవాన్ని గుర్తించాలని, హాథిరాం బావోజి ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయాలని, టిటిడి పాలక మండలిలో బంజారాలకు అవకాశం కల్పించాలని బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ కోరారు.టీటీడి మఠంలో బంజారాలకు ఉచిత వసతి కల్పించాలని, శ్రీ హాథిరామ్ బావాజీ వారి ఆస్తులకు రక్షణ కల్పించి అభివృద్ధి చేయాలని ప్రధాన డిమాండ్స్ తో శ్రీ శ్రీ శ్రీ స్వామి హాథిరాం భావోజీ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎపి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ ను విజయవాడలో కమిటీ సభ్యులు కలవడం జరిగింది .

## బొలెరో వాహనం ఢీకొని మహిళ మృతి

**టీ మీడియా, డిసెంబర్ 20,కారేపల్లి:**



బొలెరో వాహనం ఢీకొని మహిళా మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం మధుర నగర్ లో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మధురానగర్ కు చెందిన గుగులోతు లక్ష్మీ(60) తన భర్త తో కలిసి శుక్రవారం భర్త పెన్షన్ డబ్బుల కోసం భార్యభర్తలు కలిసి ఇంటి నుండి బయలుదేరారు. మధుర నగర్ సెంటర్లో పత్తి లోడ్ చేస్తున్న మహీంద్రా బోలేరో ను బొక్కలతండాకు చెందిన వాంకుడోత్ సాయి వేగంగా వెనుకకు నడపడంతో వెనకనే ఉన్న లక్ష్మీ మీదకు వాహనం టైరు ఎక్కింది. దీంతో లక్ష్మీ అక్కడికక్కడే మృతి చెందింది. లక్ష్మి భర్త గుగులోత్ దేశ్యా ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎన్. రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తేదీల ఫిక్స్

- ఏర్పాట్లపై అధికారుల ప్రాథమిక సమావేశం

**టి మీడియా, డిసెంబర్ 20,కర్నూలు :**



శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుండి మార్చి1 వరకు నిర్వహించనున్నారు. 11రోజులపాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం శ్రీశైలం కార్యనిర్వాహణ అధికారి ఎం.శ్రీనివాసరావు దేవస్థానం, ఇంజనీరింగ్ అధికారులతో పర్యవేక్షకులు, వైదిక కమిటీతో ప్రాథమిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక తహశీల్దార్ కె.వి.శ్రీనివాసులు, అటవీశాఖ రేంజ్ అధికారి సుభాష్ రెడ్డి, మండల ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు డా.ఆర్.శ్రీవాణి, స్థానిక పోలీస్ స్టేషన్ ఎ.ఎస్.ఐ బి.సి.గురువయ్య, దేవస్థానం వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న అపోలో వైద్యులు డా.టి. శశిధర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ముందుగా గత సంవత్సరపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై రూపొందించిన డాక్యుమెంటరీ ప్రదర్శించారు.అనంతరం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ%ూ% జిల్లా యంత్రాంగ సహాయ సహకారాలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్క ఉద్యోగి కూడా భక్తుల సౌకర్యాల పట్ల పూర్తి శ్రద్ధవహించాలన్నారు. ముఖ్యంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్ని విభాగాల వారిని ఆదేశించారు. అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, ఆయా విభాగాల పరంగా చేపట్టాల్సిన చర్యలకు తగు ముందస్తున్న ప్రణాళికలను (యాక్షన్ ప్లాన్) రూపొందించాలన్నారు. అనుగుణంగా ఏర్పాట్లలో నిమగ్నం కావాలన్నారు. అన్ని ఏర్పాట్లు కూడా ఫిబ్రవరి మొదటివారం చివరిలోగానే పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

### ఫిబ్రవరి 19 నుంచి బ్రహ్మోత్సవాలు..

బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19వ తేదీ ప్రారంభమవుతున్నప్పటికీ, ముందస్తుగానే భక్తులు క్షేత్రానికి చేరుకుంటారని చెబుతూ అన్ని ఏర్పాట్లు కూడా ముందస్తుగా పూర్తికావడం తప్పనిసరి అన్నారు. దేవస్థానం ఉద్యోగులందరూ కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. దేవస్థానం అన్ని విభాగాలు కూడా సమిష్టిగా పరస్పర సమన్వయంతో ఉత్సవ నిర్వహణలో విధులు నిర్వహించాలన్నారు.ముఖ్యంగా గత సంవత్సరం కంటే కూడా ప్రతీచోటకూడా అవకాశం మేరకు 20శాతం నుంచి 30శాతం దాకా అదనపు ఏర్పాట్లు ఉండాలన్నారు.అనంతరం కార్యనిర్వహణాధికారి విభాగాల వారీగా బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు సంబంధించిన అంశాలను గురించి కూలంకుషంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయా విభాగా ధిపతులకు, పర్యవేక్షకులకు పలు ఆదేశాలు జారీ చేశారు.వైదిక సిబ్బంది,ఆలయ విభాగాధికారులు పరస్పర సమన్వయంతో ఉత్సవాలలో జరిగే ఆయా కైంకర్యాలన్నీ ఎలాంటిలోటు లేకుండా సంప్రదాయబద్ధంగా జరిపించాలన్నారు. ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఆలయవిభాగానికి సూచించారు.తరువాత ఉత్సవాలలో నిర్వహించాల్సిన ఆయా వైదిక కార్యక్రమాలు, వాహనసేవలు, స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాల సమర్పణ, ఉత్సవాల సమయంలో ఆలయ వేళలు, దర్శనం ఏర్పాట్లు మొదలైన వాటి గురించి చర్చించారు. ఇక మహా శివరాత్రి రోజైన ఫిబ్రవరి 26న జరిగే ప్రభోత్సవం, పాగాలంకరణ, బ్రహ్మోత్సవ కల్యాణం, ఆ మరునాడు జరిగే రథోత్సవం తదితర కార్యక్రమాలకు సంబంధించి తగు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలన్నారు.

### పాదయాత్ర భక్తులకు సౌకర్యాలు..

అనంతరం పాదయాత్రతో వచ్చే భక్తుల సౌకర్యార్థం నాగలూటి, పెద్దచెరువు, భీమునికొలను, కైలాసద్వారం, సాక్షిగణపతి మొదలైన చోట్ల చేయవలసిన ఏర్పాట్ల గురించి చర్చించారు. అటవీశాఖ సహకారముతో నడకదారిలో వచ్చే భక్తులకు ఆయా ఏర్పాట్లను కల్పించాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు, జ్యోతిర్ముడి సమర్పణకు చేయాల్సిన ఏర్పాట్లు మొదలైనవాటి గురించి పలు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా మహాశివరాత్రికి వచ్చే భక్తులు సేదతీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో పైప్ పెండాల్స్, షామియానాలు మొదలైన వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వీటివద్ద తగినంత విద్యుద్దీపాల ఏర్పాటు ఉండాలన్నారు. అదేవిధంగా తగినన్నీ శౌచాలయాలు ఉండాలన్నారు. ఈ సంవత్సరం సంచార శౌచాలయాల ఏర్పాటును కూడా పరిశీలించాలన్నారు.క్యూకాంప్లెక్స్ లో, క్యూలైన్ల లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా దర్శనానికి వేచివుండే భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారం మొదలైన వాటిని అందజేస్తుండాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమై ఎటువంటి లోపాలు ఉండకూడాదన్నారు.క్యూలైన్లన్నీ ధృడంగా ఉండేవిధంగా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ప్రజాసౌకర్యాలకు అవసరమైన అన్ని మరమ్మతులు చేయించి అన్నింటిని కూడా వినియోగంలోకి వచ్చేవిధంగా తగు ఏర్పాట్లు చేయాలని పారిశుద్ధ్య విభాగపు అధికారులను ఆదేశించారు.క్షేత్ర పరిధిలో అవసరమైన చోట్ల అదనపు కుళాయిలను ఏర్పాటు చేయాలన్నారు.స్వచ్ఛ శ్రీశైలంలో భాగంగా క్షేత్రపరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు.గతంలో వలనే క్షేత్రపరిధిని జోన్లుగా, సెక్టార్లుగా విభజించి ఎప్పటికప్పుడు చెత్తాచెదారాలను తొలగించేవిధంగా పారిశుద్ధ్య ఏర్పాట్లు ఉండాలన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు, సామానులు భద్రపర్చుగది, ట్రాఫిక్ నియంత్రణ మొదలైన అంశాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, భద్రతా విభాగం ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. గత సంవత్సరం కంటే కూడా ఈ సారి అదనపు ప్రదేశాలలో కూడా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు.అలాగే పార్కింగు ప్రదేశాల వివరాలు స్పష్టంగా తెలిసేవిధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలలో ట్రాఫిక్ నిలిచిపోవడం లాంటి అంతరాయాలు లేకుండా ఉండేందుకు తగు ముందస్తు చర్యలు చేపట్టాలని భద్రతా విభాగాన్ని ఆదేశించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ శాఖ వారితో తగు సమన్వయ చర్యలు చేపట్టాలని కూడా ఆదేశించారు. ఉత్సవ సమయాలలో ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి రికవరీ వాహనం, టోయింగ్ వాహనాలను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా పాతాళగంగలో కూడా అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ముఖ్యంగా పాతాళగంగలో సేఫ్టీ మెష్ (రక్షణ కంచె), పాతాళగంగలో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు అవసరమైన గదుల ఏర్పాటు పాతాళగంగ మెట్ల మార్గంలో అవసరమైన మరమ్మతులు మొదలైన వాటిపట్ల శ్రద్ధ కనబర్చాలన్నారు.భక్తులరద్దీకి తగినట్లుగా అన్నప్రసాద వితరణ ఏర్పాట్లు ఉండాలన్నారు. క్షేత్రపరిధిలో అన్నదానం చేసే స్వచ్ఛంద సేవా సంస్థలకు దేవస్థానం పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఉత్సవాలలో పండుగ వాతావరణం ఉండేవిధంగా విద్యుద్దీపాలంకరణ ఉండాలని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ఆరుబయలు ప్రదేశాలలో తగినంతగా విద్యుద్దీపాల ఏర్పాటు ఉండాలన్నారు. ఉత్సవాలలో పుష్పాలంకరణను సంప్రదాయబద్ధంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఉద్యానవన అధికారిని ఆదేశించారు. భక్తులను అలరించేందుకు ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ప్రజాసంబంధాల విభాగాన్ని ఆదేశించారు. వేదసంస్కృతి, సనాతన ధర్మంపై అవగాహన కలిగించే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సమావేశంలో వివిధ శాఖ అధికారులు ప్రసంగించారు.

## హర్యానా మాజీ సిఎం ఓం ప్రకాష్ చౌతాలా మృతి

**(మొదటిపేజీ తరువాయి..)**

చౌతాలాకు చెందిన ఐఎన్ఎల్‌డీ పార్టీ గతంలో బీజేపీతో కలిసి పనిచేసింది. 2005 నుంచి ఆ పార్టీ - అధికారానికి దూరంగానే ఉంది.

**మోదీ సంతాపం :** హరియాణా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.చౌతాలా చాలా ఏళ్లుగా రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా పని చేశారు. తన తండ్రి దేవీ లాల్ పనులను మరింత ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేశారు అని ఎక్స్ వేదికగా మోదీ ట్వీట్ చేశారు.

**ఆయన లోటు తీర్చలేనిది! :** ఓం ప్రకాశ్ చౌతాలా మృతిపై హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ ట్వీట్ చేశారు. 'చౌతాలా మరణం చాలా బాధాకరం. ఆయనకు నా నివాళులు. ఆయన తన జీవింతాంతం రాష్ట్రానికి, సమాజానికి సేవ చేశారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు' అన్నారు.

**నాకు అన్నలాంటివారు! :** ఓం ప్రకాశ్ చౌతాలా మృతి పట్ల హరియాణా మాజీ సీఎం, కాంగ్రెస్ నేత భూపేంద్ర సింగ్ హుడా తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఓం ప్రకాశ్ చౌతాలా సీఎంగా ఉన్నప్పుడు నేను లోక్‌సభ సభ్యునిగా ఉన్నాను. మా మధ్య మంచి స్నేహ సంబంధం ఉండేది. చౌతాలా ప్రజలకు ఎంతో సేవ చేశారు. ఆయన ఎప్పుడూ యాక్టివ్?గా ఉండేవారు. ఆయన ఇంత తొందరగా మనల్ని విడిచి వెళ్లిపోతారని నేను ఊహించలేదు. ఆయన చాలా మంచి వ్యక్తి, నాకు పెద్దన్నయ్య లాంటివారు" అని అన్నారు.

**ఆయన ఆత్మకు శాంతి కలగాలి! :** 'ఓం ప్రకాశ్ చౌతాలా మరణవార్త చాలా బాధాకరం. ఆయన హరియాణాకు, దేశానికి ఎంతో సేవ చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ట్వీట్ చేశారు.

## వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

- జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లె.శ్రీనివాస్

**టీ మీడియా, డిసెంబర్ 20, వనపర్తి బ్యూరో :**




వనపర్తి జిల్లా కేంద్రంలోని యం.బీ గార్డెన్ లో జిల్లాలోని ఆర్ఎంపి, పిఎంపి జిల్లా కార్యవర్గం పాల్గొనటం జరిగింది. ఆర్ఎంపి, పిఎంపి అవగాహన సమావేశంలో జిల్లా వైద్య %ు%ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాస్ పాల్గొని సలహాలు సూచనలు ఇవ్వటం జరిగింది. ఆర్ఎంపి, పిఎంపి ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి .ఇంజక్షన్లు చేయరాదు .పేషంట్ లను ప్రైవేట్ ఆసుపత్రులకు రెఫర్ చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేయమన్నారు నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు చేస్తే ప్రథమ చికత్స కేంద్రం లను సీజ్ చేయటం జరుగుతుందన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు

**టీ మీడియా డిసెంబర్19 ఆత్మకూర్:**



కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమాన పరిచిన కారణం మరియు పార్లమెంట్ సాక్షిగా తోటి పార్లమెంట్ సభ్యులపై దాడి చేసిన కారణంగా అమరచింత బి జె యం మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మేర్వ రాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్, రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బీట్లి రాజశేఖర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, బీజేవైఎం కార్యకర్తలు అశోక్ నంద అశోక్,భోపాల్,సందీప్ ప్రశాంత్,నాని,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు ఆహ్వానం


**టీ మీడియా, డిసెంబర్ 20, వనపర్తి బ్యూరో :**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అర్ఎల్డీ కళాశాల) 1974-2024. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను ఆహ్వానం కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్నందున ఉమాపతి జిల్లా వీఐపీ లకు ఇన్విటేషన్ ఇవ్వాలని ఆహ్వాన కమిటీ , గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల కమిటీ నిర్ణయం తీసుకోవడంతో ఉత్సవాలను జయప్రదం చేయడానికి ముందుకు వచ్చి ఇస్తున్న ఆహ్వాన కమిటీ సభ్యులు. ఇన్విటేషన్ అందుకున్న వారు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి , అడిషనల్ కలెక్టర్ లు వెంకటేశ్వర్ ,సంచిట్ సగర్వాల్,ఎస్పీ రావు గిరిధర్ , జిల్లా జడ్జి, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన వారిలో రిటైర్డ్ జె.సీ చీర్ల శ్రీనివాసులు , సీనియర్ అధ్యాపకులు గులాం హుస్సేన్, జిపి కిరణ్, వైస్ చైర్మన్ శ్రీధర్, మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్, రచయిత జనజ్వాల, సీనియర్ అధ్యాపకులు నారాయణ తదితరులు ఉన్నారు.

## యూనివర్సిటీ డైమండ్ జూబ్లీ వేడుకలో పాల్గొన్న జిల్లెల

**టీ మీడియా, డిసెంబర్ 20, వనపర్తి బ్యూరో :**




హైదరాబాద్ ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా డైమండ్ జూబ్లీ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ అప్పటి మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి ఈ అగ్రికల్చర్ యూనివర్సిటీని ప్రారంభించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, యూనివర్సిటీ అధికారులు పాల్గొనడం జరిగింది.

## 26న ఆశా వర్కర్స్ చలో ఖమ్మం

**టీ మీడియా,డిసెంబర్ 20,సత్తుపల్లి:**

నిర్మల్ జిల్లాలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర బస్సుయాత్ర ఈ నెల 26 న ఖమ్మం రానున్న%శీ%దున జిల్లాలోని ఆశా వర్కర్లు చలో ఖమ్మంకు తరలి రావాలని సీఐటీయూ జిల్లా నేతలు ఏర్పుల రాములు,బాణోత్ అమల లు ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల కేంద్రంలో జరిగిన ఆషాల సమావేశంలో పాల్గొని అన్నారు.కనీసవేతనం,ప్రమోషన్లు,పి.ఎఫ్,ఈఎస్ఐ పలు డిమాండ్ల సాధనకు బస్సుయాత్ర చేపట్టినట్లు తెలిపారు.బస్సు యాత్ర పోస్టర్లు విడుదల చేశారు.

## పారంభమైన సీపీఐ(ఎం) జిల్లా 3వ మహాసభలు

**(మొదటిపేజీ తరువాయి..)**

ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలోని జిల్లా నేతలు, మండల కార్యదర్శులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. డప్పు నృత్యాలు, కోలాటాలు, అభ్యుదయ గీతాలు ఆకర్షణగా నిలిచాయి. పార్టీ శ్రేణులు జెండాలు చేతభుని నినాదాలతో హొరెత్తించారు. ప్రదర్శనతో రోడ్లన్నీ ఎర్రబారాయి. చాలా కాలానికి భారీ ప్రదర్శన నిర్వహించడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ ప్రదర్శన పాతబస్టాండ్, కొత్త బస్టాండ్, గోవింద్ సెంటర్, కోర్ట్ ఏరియా, సింగరేణి సూపర్ బజార్ మీదుగా 24 ఏరియా కమ్యూనిటీ హాల్ వరకు సాగింది. అనంతరం సింగరేణి కమ్యూనిటీ హాల్ (అమరజీవి దేవులపల్లి యాకయ్య నగర్, గూగులోత్ ధర్మ, మోరంపూడి పుల్లారావు ప్రాంగణం) ఎదుట పార్టీ రాష్ట్ర నేత కాసాని ఐలయ్య జెండా ఆవిష్కరణ చేశారు.

అనంతరం నేతలు, కార్యకర్తలు, డెలిగేట్లు అమరుల స్థూపానికి రెడ్ సెల్యూట్ చేస్తూ సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, బి.వెంకట్, విడియం బాబురావు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పి.సోమయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే.రమేష్ శ్రద్ధాంజలి ఘటించారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య, అమరజీవి సీపీఐ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, పశ్చిమబెంగాల్ మాజీ సీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బుద్ధదేవ్ పట్టాచార్య, వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం, సున్నం రాజయ్య, కుంజా బొజ్జి, మోరంపూడి పుల్లారావు, సేనాదాలు ఇచ్చారు.